# సృష్టిసైజం ★

రచన :
శ్రీ పి. వి. డి. యన్. మూర్తి, బి. యస్. సి.

ఆ రోజు సంధ్యాసమయం. వేసంగి కావటం వలన ఇంకా ఉక్కబోతగానే ఉంది. డిగ్రీ పూర్తి చేసావ పి. జి. లో సీటు రాకపోయే సరికి ఉద్యోగాల వేటలోపడిన నేను ఆ ముందు రోజే ఒక వ్రాత పరీక్షకు విశాఖ పట్నం వెళ్ళి వచ్చాను. బడలికతో నడుమువాల్చిన నేను అప్పుడే నిద్రలేచి టాయిలెట్ అయి షికారుకని బయలుదేరాను. ఎందుచేతనో ఆ రోజంతా చాలా 'డల్'గా ఉంది. కావలసిన స్నేహితులు ఎవ్వరూ కనబడకపోయే సరికి మెయిన్ రోడ్‌లో కాసేపు తిరిగి, అటు నుండి ఒక అర్థగంట గ్రంథాలయంలో గడిపి గంట ఏడున్నర దాటుతుండగా ఇంటి ముఖం పట్టాను. దారిలో నోరు ఆర్చుకుపోయినట్టుండే సరికి అక్కడే ఉన్న యమ్. వి. యమ్. సోడాషాపుకు వెళ్ళి ఒక లస్సీ ఆర్డర్ ఇచ్చాను. కౌంటర్ పై ఉన్న సినిమా పత్రికను తీసి కూర్చుని తిరగవేయ సాగాను.

ఇంతలో పక్కనే ఉన్న గుడ్డి బిచ్చగాడు చేయిచాసేసరికి జేబులోని చిల్లర తీసి ఇచ్చాను. వాడు తనపని కొనసాగిస్తున్నాడు. లస్సీ రాగా తీసుకొని కొంచెం, కొంచెం త్రాగుతున్నాను. పత్రిక చూస్తూ లస్సీ తాగుతున్న నేను అక్కడికి ఒక విద్యార్థుల గుంపువచ్చే సరికి నాస్నేహితులు ఎవరైనా ఉన్నారేమోనని తలెత్తి చూసాను. ఎవ్వరూ లేరు. మళ్ళీ పత్రికలోనికి దృష్టిని పోనిచ్చాను. కానీ, అక్కడ ఆ విద్యార్థుల నవ్వులకీ, కేరింతలకీ చదువ బుద్ధికాక పత్రికను మడిచి లస్సీ పని పడుతున్నాను.

ఆ గుంపులో ఒక విద్యార్థి 'అనుకరణని పుణుడు' లాగున్నాడు. తన జోక్స్‌తోనూ, తమ కాలేజీ లెక్చరర్లు, అమ్మాయిలు, అబ్బాయిలూ, సినిమా యాక్టర్లు రాజకీయ నాయకులు అందరినీ, అన్నిటినీ అనుకరిస్తూ, అక్కడే డాన్సు చేస్తున్నంతపని చేస్తూ అందరినీ నవ్విస్తున్నాడు. అనుకరణ బాగానే ఉన్నా మరీ మోతాదు ఎక్కువ కావటంతో నాకు అంతగా నచ్చలేదు. ఇంతలో ఆ బిచ్చగాడు వాళ్ళ వద్దకు కూడా వెళ్ళి చేయిచాపాడు. అందరూ కసురుకోపటంతో వాడు వెళ్ళిపో

మీ కోరకు...
మేము
SNH
తయారుచేస్తున్నాము.
శ్రీ నిత్యా బనియన్లు
* బనియన్లు - జెట్టీలు,
* ఫాన్సీ కలర్ రకాలు.
: వివరములకు :
Sri Nithya Hosieries
11-C, Ramaiah Colony.
TIRUPUR - 638 602.
Stockists :
Sri Saradhi Banian Stores
Vastralatha, Vijayawada-520 001.

యాడు. వారి ఆర్డర్ పూర్తి కాలేదేమో ఆ 'అనుకరణనిపుణుడు' ఇంకా తన కళను ప్రదర్శిస్తున్నాడు. అందరి అనుకరణా పూర్తయ్యేసరికి ఇక ఏమీ తోచక ఆ గుడ్డివాడిని అనుకరించటం మొదలు పెట్టాడు. అలా చేసేసరికి మిగిలిన విద్యార్థులంతా తెగ నవ్వుతూ ఆ అనుకరణ గుడ్డి చేతిలో చిల్లర, నోట్లు విదజల్లారు. అవి తిరిగి తీసుకోవటానికి కాదేమో! అందుకే వారి ఆర్డర్ వచ్చేసరికి బిల్లు తనే తీవిగా తనే చెల్లిస్తున్నట్టుగా ఆ డబ్బులోనే చెల్లించి, మిగిలిన చిల్లర జేబులో వేసుకున్నాడు. తరువాత వారి ఆర్డర్ రావటంతో వాటిని సేవించటంలో నిమగ్నమయ్యారు వాళ్ళు.

ఇదంతా గమనిస్తున్న నేను లస్సీ తాగేసానన్న సంగతి మరచిపోయాను. ఇంకా గ్లాసు అలా చేతిలోనే ఉంచుకుని ఆలోచనలో పడ్డాను. నా ఆలోచన అంతా ఒక్కటే. నిజంగా గుడ్డివాడు వచ్చి అడిగితే డబ్బులీయనివారు, పైగా కసురుకున్నవారు వాడిని అనుకరించిన వాడికి డబ్బులిచ్చారు. అలా ఎందుకు చేసారు? అని ప్రశ్నించుకుంటే నాలో ఎన్నో వెర్రి ఆలోచనలు తలెత్తుతున్నాయి. ఆ విద్యార్థి ఖరీదైన బిచ్చగాడిలా ఉన్నాడా? తమతోటి విద్యార్థిలోని ప్రతిభనుమానా? లేక అసలు కంటే నకిలీకే ఎక్కువ ప్రాధాన్యమిచ్చే మన మనస్తత్వం వలనా? ఏది ఏమయినా చివరకు మనం ఇలా తయారయ్యాం. మనం ఎటు పోతున్నాం? మనం సాధిస్తున్నది పురోగతా? తిరోగతా? మనం ఏం చేస్తున్నామో, ఏం సాధిస్తున్నామో, అఖరకి ఎలా బ్రతుకున్నామో, ఎందుకు బ్రతుకుతున్నామో కూడా మనకే తెలియని పరిస్థితికి వచ్చేసాం. ఇలా ఆలోచించుకుంటూ పోతే, ఎవరికి వారు ప్రశ్నలు వేసుకోవటం తప్ప ఎవ్వరూ జవాబు చెప్పలేరేమొ! అదేనేమో ఈ 'సృష్టి నైజం' ఇంతలో దూరం నుండి ఒక స్నేహితుడు అరచిన అరపుతో తేరుకుని అక్కడ నుండి నెమ్మదిగా కదిలాను.

★



కావలెను

మా చేత తయారించు అత్యుత్తమమైన జంకాళాలు, బెడ్ షీట్లకు ఆర్డరు బుక్ చేయుటకు క్రొత్త కమిషన్ ఏజెంట్లు కావలెను.

మీకు కావలసిన వాటికి మా అధికారం పొందియున్న ఏజెంట్ల వద్ద ఆర్డరివ్వండి.

: Mfrs :

Nandakumar Industrials

P. B. No. 57 :: BHAVANI - 638 302.